




పోలీసుల స్పెషల్ డ్రైవ్



ప్రజాశక్తి-నెల్లూరు :మద్యం సేవించి వాహనాలు నడపటం చట్టరీత్యా నేరమని, పోలీసుల తనిఖీల్లో పట్టుబడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్పి కె.ఆరీఫ్ హఫీజ్ పేర్కొన్నారు. బుధవారం అర్ధరాత్రి సమయం దాటిన అనంతరం ఎస్పి ఆదేశాల మేరకు రోడ్డు ప్రమాదాల నియంత్రణే ప్రధాన లక్ష్యంగా నగరంలో డ్రంక్ అండ్ డ్రైవ్ పై స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. జిల్లా అన్ని పోలీసు స్టేషన్ల పరిధిలో సబ్ డివిజన్ పోలీస్ అధికారుల నేతృత్వంలో సిఐలు, ఎస్ఐలు వారి సిబ్బందితో కలిసి డ్రంక్ అండ్ డ్రైవ్ మీద స్పెషల్ డ్రైవ్ నిర్వహించి 36 మందిపై కేసులు నమోదు చేశారు. ముఖ్యంగా మద్యం సేవించి వాహనాలు నడపటం, ట్రిపుల్ రైడింగ్, పత్రాలు లేని వాహనాలు, నంబర్ ప్లేట్ లేని వాహనాలపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని పోలీసు సిబ్బందికి సూచించారు.

సంగం, నెల్లూరు బ్యారేజీ పేర్లు మార్పు తప్పదా..?

◆సిఎం దృష్టికి విషయం
◆మంత్రి ఆనం సూచనప్రాయ ప్రకటన
◆వైసిపి నేతల్లో ఆందోళన

రాష్ట్ర రాజకీయాల్లో వైసిపి ప్రభుత్వం తీసుకొచ్చిన సాంప్రదాయాన్ని టిడిపి కొనసాగించడానికి సిద్ధమవుతున్నట్లు కనిపిస్తోంది. కీర్తిశేషులు, ప్రముఖులు, సమాజానికి సేవ చేసిన వ్యక్తుల పేర్లతో ఏర్పాట్లు చేసిన ప్రాజెక్టు, విద్యా సంస్థలు, ప్రభుత్వ పథకాలకు గత ప్రభుత్వం పేరు మార్పు చేసింది. రాష్ట్ర స్థాయిలో జరిగిన ఈ పరిణామాలు ప్రస్తుతం జిల్లాకు తాకనున్నట్లు తెలుస్తోంది. ఇటీవల అసంపూర్తిగా, అఘమేఘాలపై ప్రారంభమైన సంగం, నెల్లూరు బ్యారేజీలకు ముఖ్య మంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పేర్లు ప్రకటించారు. దీనిపై టిడిపి అభ్యంతరాలు వ్యక్తం చేయడానికి సిద్ధమైనట్లు తెలుస్తోంది. ఈ పేర్లు మార్పునకు సిఎం దృష్టికి ప్రతి పాదనలు తీసుకెళ్లడానికి ప్రయత్నాలు జరుగుతున్నట్లు సమాచారం. ఇదే జరిగితే రాజకీయ పరిణామాలు మరింత దిగజారే అవకాశాలు కనిపిస్తోన్నాయి.

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

రాష్ట్ర ప్రభుత్వాలు తమ పథకాలకు, కట్టిన ప్రాజెక్టులు, విద్యా సంస్థలకు మహనీయుల పేర్లు పెట్టుకోవడం పరిపాటి. ఇటీవల కాలంలో దేశ నేతలు, స్వాతంత్ర్య పోరాటంలో అశువులు బాసిన వ్యక్తులు దాదాపు కనిపించడం లేదు. ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆపార్టీ నేతల పేర్లు ఆయా ప్రాజెక్టులకు పెట్టుకోవడం పరిపాటిగా మారి పోయింది. గతంలో ఎలా ఉన్న 2019 అధికారంలోకి వచ్చిన వైసిపి గతంలో పెట్టిన పేర్లను మార్పుచేయడంతో వివాదం ముదిరి నట్లుగా తెలుస్తోంది. విజయ వాడల్లో ఎన్‌టిఆర్ హెల్త్ యూనివర్సిటీకి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హెల్త్ యూనివర్సిటీగా నామకరణం చేశారు. సాంకేతికపరమైన ఇబ్బందు లున్నా అప్పటి ముఖ్యమంత్రి వెనక్కితగ్గలేదు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే దాన్ని మళ్లీ డాక్టర్ ఎన్‌టిఆర్ హెల్త్ యూనివర్సిటీ పేరు పెట్టిన విషయం తెలిసిందే. నెల్లూరు జిల్లా రాజకీయాల్లో ప్రముఖులుగా పనిచేసిన వ్యక్తుల పేర్లు



సంగం బ్యారేజీ

పెట్టారు. నెల్లూరు నగర నడిబొడ్డున ఉన్న స్టేడియంకు ఏసి సుబ్బారెడ్డి క్రీడా ప్రాంగణంగా పేరు పెట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రూ.318 కోట్లతో నిర్మించిన మెడికల్ కాలేజీకి ఏసి సుబ్బారెడ్డి మెడికల్ కాలేజీగా పేరు పెట్టారు.మద్రాసు బస్టాండ్ ప్రాంతంలోని కూరగాయల మార్కెట్‌కు ఏసి సుబ్బారెడ్డి మార్కెట్‌గా పేరు పెట్టారు. ఎంతో మంది మహనీయులున్నా ఏసి కుటుంబం పేరు స్థిర స్థాయిగా ఉండేలా కొన్ని ప్రాజెక్టులకు వారిపేర్లు పెట్టారు. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో 2006లో నెల్లూరు బ్యారేజీ 2008లో సంగం బ్యారేజీకు శంకుస్థాపన చేశారు. రాజశేఖర్‌రెడ్డి కొంత పనిచేయించారు. ఆయన మరణం అనంతరం ముఖ్యమంత్రులుగా వచ్చిన కె.రోశయ్య, కిరణ్‌కు మార్‌రెడ్డి కొద్ది నిధులు ఖర్చుచేశారు. నెల్లూరు అల్లుడుగా ప్రాజెక్టులుపూర్తి చేస్తామని చెప్పినా జరగలేదు. 2014లో అధికారంలోకి వచ్చిన చంద్రబాబునాయుడు 80 శాతం వరకు పనులు చేశారు. 2015 నుంచి 2019 వరకు ఇదిగో, అదిగో ప్రారంభిస్తుమన్నాంటూ కాల యాపన చేశారు. ప్రభుత్వం మారిపోయింది. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చాక మరో 10 శాతం పనులు చేశారు. అఘమేఘాలపై ఈ రెండు ప్రాజెక్టులను ఒకేసారి ప్రారంబించారు. అప్పటికే మేకపాటి గౌతమ్‌రెడ్డి మృతి చెంది ఉండడంతో సంగం బ్యారేజీకు ఆయన పేరు పెట్టారు. తరువాత నెల్లూరు బ్యారేజీకు సీనియర్ రాజకీయ నేత కోవూరు ప్రాంతంలో సుదీర్ఘకాలం పనిచేసిన నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి పేరు పెట్టాలని ఆయన కుమారుడు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి విజ్ఞప్తి చేడయంతో వెంటనే నెల్లూరు బ్యారేజీకు ఆయన పేరు పెట్టారు. తమ ప్రభుత్వంలో పూర్తి చేసిన వాటికి వారి పేర్లు ఏమిటని టిడిపి నేతలంటున్నారు. ఆపేర్లు మార్పుచేయాలంటూ డిమాండ్ చేస్తున్నారు.

ఆ ప్రాజెక్టుల పేర్లు మార్పు చేస్తాం : ఆనం

"మా ప్రభుత్వంలో కొన్ని ప్రాజెక్టులు (సంగం,నెల్లూరు) పూర్తి చేస్తే వాటికి వైసిపి నేతలు పేర్లు పెట్టుకున్నారు. దీనిని ఎట్టి పరిస్థితుల్లో ఒప్పుకోం. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకెళ్లి మార్పుచేయడానికి చూస్తాం. కాంగ్రెస్, టిడిపి ప్రభుత్వంలోనే ఈ ప్రాజెక్టులు పూర్తిచేస్తే ఇలా చేస్తారా? జిల్లాలో అనేక ప్రాజెక్టులకు అనవ సరంగా పేర్లు పెట్టారు. ఎలా చేయాలో పరిశీలించి చేస్తాం" అంటూ మంత్రి ప్రకటన చేశారు. దీంతో వైసిపి నేతల్లో కొంత ఆందోళన నెలకొంది. ఏసి కుటుంబం అనేక సంస్థలకు పేర్లు పెట్టుకుందని, ఎవరూ మార్పు చేయలేదని, ఇప్పుడు ఇలా ప్రకటన ఏమిటనే అంటున్నారు.



నెల్లూరు పెన్నా బ్యారేజీ



పొగాకు వేలం కేంద్రంలో పరిశీలన

ప్రజాశక్తి-కందుకూరు :ఒంగోలు పొగాకు బోర్డు రీజినల్ మేనేజర్ ఎం లక్ష్మణ రావు కందుకూరు 27వేలం కేంద్రాన్ని గురువారం సందర్శించారు. లక్ష్మణరావు పొగాకు సూర ముక్క వేలం ప్రక్రియను పరిశీలించారు. కంపెన వారిని పొగాకు సూర ముక్కకు మంచి ధరలు ఇవ్వా లని కోరారు. అనంతరం వారు రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ రైతు సోదరులు పొగాకు సూర, ముక్కలో తేమ వేడి లేకుండా మంచిగా మార్కెట్‌కు తెచ్చు కోవాలని తెలిపారు. ప్రస్తుతం ఉన్న మార్కెట్ ను దష్టిలో ఉంచుకొని పొలాలు, బారన్ లు అధిక ధరలకు లీసుకు తీసుకోవద్దని తెలియ చేసారు. అలా చేయడం వలన భవిష్యత్ ప్రశ్నార్ధకం అవుతుందని తెలిపారు. అనధికారికంగా పొగాకు బోర్డు అనుమతి లేకుండా బ్యారన్లు నిర్మిస్తున్నారని, అలా నిర్మించడం పొగాకు బోర్డు చట్ట ప్రకారం నేరమని తెలిపారు.

నెల్లూరు జైలుకు 'పిన్నెల్లి' తరలింపు

ప్రజాశక్తి -నెల్లూరు :వైసిపి నేత, మాచర్ల మాజీ ఎంఎల్ఎ పిన్నెల్లి రామకృష్ణారెడ్డిని పోలీసు అధికారులు గురువారం ఉదయం నగరంలోని జిల్లా కేంద్ర కారాగారానికి భారీ బందోబస్త్ నడుమ తరలించారు. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కమిషన్ నిబం ధనలకు విరుద్ధంగా వ్యవహరించడం, పోలింగ్ బూత్‌లో ఈవిఎంను ధ్వంసం చేయడం, పోలీసులపై చేయి చేసుకోవడం తదితర పరిణామాలపై ఇసి పిన్నెల్లి రామ కృష్ణారెడ్డిపై వివిధ సెక్షన్ల కింద కేసులు నమోదు చేసింది. ఈ నేపథ్యంలో పిన్నెల్లిని బుధవారం పోలీసులు అరెస్టు చేసిన విషయం విదితమే. దీంతో ఆయనకు గురువారం కోర్టు 14 రోజుల రిమాండ్ విధించింది. దీంతో ఆయన్ను పోలీసు అధికారులు భారీ పోలీసు బందోబస్తునడుమ సెంట్రల్ జైలుకు తీసుకొచ్చారు. అక్కడే వైద్యులు పరీక్షలు నిర్వహించారు.

నూతన క్రిమినల్ చట్టాల అమలును నిలిపివేయాలి

'ఐలు' డిమాండ్

ప్రజాశక్తి-నెల్లూరు

జూలై 1 నుంచి అమల్లోకి రానున్న మూడు కొత్త క్రిమినల్ చట్టాలను అమలు చేయాలన్న ఆలోచన విరమించుకోవాలంటూ ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ (ఐలు) ఆధ్వర్యంలో న్యాయవాదులు నిరసన చేపట్టారు. గురువారం నగరంలోని జిల్లా కోర్టు సముదా యంలో ఈ నిరసన నిర్వహించారు. ఐలు సభ్యులు, సీనియర్ న్యాయవాదులు జక్కా శేషమ్మ, డి ఎస్ వి ప్రసాద్ మాట్లాడుతూ దేశంలోని చాలామంది మేధావులు ఈ చట్టాల అమలువల్ల తలెత్తే పరిస్థితులను గుర్తించి ఆందోళన వ్యక్తంచేస్తున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం న్యాయ వాదుల ఆందోళనను ఏమాత్రం పట్టించుకోకుండా పోవడం దారుణమన్నారు. 25 డిసెంబర్ 2023 భారత రాష్ట్రపతి ఈ చట్టాలకు ఆమోదముద్ర వేశారన్నారు. భారతీయ నాగరిక సురక్ష 2023, భారతీయ సురక్ష సంహిత 2023, భారతీయ సాక్ష్య అధినియం 2023, ఈ మూడు చట్టాలు అమలువల్ల పాత చట్టాలు క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ 1973, భారతీయ శిక్షాస్మృతి 1860, భారతీయ సాక్ష్యాధారాల చట్టం 1872 రద్దు కాబడతాయన్నారు. జూన్ 30వ తేదీ 11.59 నిమిషాల వరకు నమోదైన కేసులకు వరిస్తాయని, ఆ కేసులు తుదిరూపు తీసుకునే వరకు ఈ చట్టాలు అమల్లో ఉంటాయన్నారు. పోలీసులు, న్యాయవాదులు, ప్రాసిక్యూటర్లు, న్యాయ మూర్తులపై అధిక భారం పడు తుందన్నారు. పార్లమెంటులో ఎలాంటి చర్చ జరగకుండా , ప్రతిపక్షాలను బయటకు పంపించి వేసి ఆమోదించడం దారుణమన్నారు. ఐలు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు అంకయ్య, చక్కా రమేష్ మాట్లాడుతూ పోలీసులకే విశేష అధి కారాలను ఈ చట్టాలు ఇస్తున్నాయన్నారు. కొత్త చట్టాల వల్ల చాలా సమస్యలు వస్తాయన్నారు. న్యాయవాదులు రాఘవ, సుమంత్, అనిల్, ప్రసాద్,కిరణ్,సుధీర్, షాజీర్, శ్వేత,మల్లిక, లక్ష్మి దేవి పాల్గొన్నారు.



నిరసన తెలుపుతున్న న్యాయవాదులు

సుపరిపాలనే ప్రభుత్వ లక్ష్యం : నారాయణ

ప్రజాశక్తి-నెల్లూరు

ప్రజలకు సుపరిపాలన అందించడమే ధ్యేయంగా టిడిపి ప్రభుత్వం పరిపాలన సాగుతుందని, అందుకు తగిన విధంగా అధికారులు పనిచేయాలని రాష్ట్ర పురపాలక, పట్టణ ఖివృద్ధి శాఖమంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ తెలిపారు. గురువారం కలెక్టరేట్‌లో కలెక్టర్ ఎం.హరినారాయణన్‌తో కలిసి హౌసింగ్, రెవెన్యూ, ఎక్సైజ్, మైన్స్, విద్యుత్ శాఖల అధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. ఆయా శాఖల పనితీరుపై మంత్రి క్షుణ్ణంగా ఆరా తీశారు. అధికారులకు పలు సూచనలు సలహాలు ఇచ్చారు. అనంతరం మంత్రి పొంగూరు నారాయణ మీడియాతో మాట్లాడుతూ పార్టీలకతీతంగా ప్రజలకు అభివృద్ధి, సంక్షేమం అందించడమే తమ ప్రభుత్వ ధ్యేయమని చెప్పారు. చెప్పారు.. త్వరలోనే మరోసారి పూర్తి స్థాయి సమీక్ష నిర్వహించి ఆయా శాఖల ద్వారా ప్రజలకు అందాల్సిన సంక్షేమాభివద్ధిపై చర్చిస్తామని తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ రూప్‌కుమార్‌యాదవ్, నారాయణ విద్యా సంస్థల జిఎం విజయభాస్కర్ రెడ్డి ఆయా శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



ఇంటర్‌లో విద్యార్థులను చేర్పించండి..

ప్రజాశక్తి-గుడ్లూరు :గుడ్లూరులోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణంలో నూతనంగా నిర్మించిన భవ నాలలో విద్యార్థులను చేర్పించి ఇంటర్ పాఠశాల నడపాలని కందుకూరు ఉప విద్యాశాఖ అధికారి ఎం.వి ప్రసాద్ ఉపాధ్యాయులను ఆదేశించారు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలను ఆయన గురువారం సందర్శించి స్థానిక ఉపాధ్యాయులతో చర్చించారు. ఈ ఏడాది నూతనంగా ఇంటర్ జూనియర్ కాలేజీని ప్రభుత్వం మంజూరు చేసింది. జూన్‌లో పాఠశాల ప్రారంభమైన ఇంతవరకు విద్యార్థులు చేరకపోవడంతో ఉపవిద్యాధికారి అసంతప్తి వ్యక్తం చేశారు. దీంతో స్థానిక ఉపాధ్యాయులు ఎస్సీ కాలనీలో పర్యటించి కొంతమంది విద్యార్థుల్ని చేర్పించారు. మధ్యాహ్నం భోజనం మెనూ ప్రకారం విద్యార్థులకు పెట్టాలని ఆయన ఆదేశించారు. హెచ్ఎం రామ్మోహన్ రావు ఉన్నారు.




ఎంఎల్ఎ 'ఇంటూరి'కి అభినందనలు

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు నియోజకవర్గ టిడిపి ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావుని గురువారం బడేవారిపాలెం గ్రామంలోని క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించారు. బొకే అందజేసి అనంతరం శుభాకాంక్షలు తెలియజేసిన పందల పాడు గ్రామం మాజీ ఉపసర్పంచ్ (క్లాస్ వన్ కాంట్రాక్టర్) రామాల కష్ణారెడ్డి , మాజీ సర్పంచ్ కూనం రామకష్ణారెడ్డి, నెల్లూరు పార్లమెంటు టిడిపి అధికార ప్రతినిధి గోచిపాతల మోషే , పందలపాడు గ్రామ పార్టీ అధ్యక్షులు కూనం సుబ్బారెడ్డి ఉన్నారు.



ఘనంగా గంధమహోత్సవం

పజాశక్తి-కందుకూరు : మున్సిపాలిటీ పరిధిలోని 11వవార్డు శామీరపాలెంలో శ్రీశ్రీ హజరత్ మహబూబ్ సుభాని 42వ గంధమహోత్సవం బుధవారం రాత్రి అంగరంగ వైభవంగా జరిగింది. ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు హాజరై పూల చాదర్ సమర్పించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ముందుగా గ్రామస్తులు నాగేశ్వరరావుని ఆత్మీయంగా ఆహ్వానిస్తూ ఘన స్వాగతం పలికారు. గంధమహోత్సవ వేడుకలను చూసేందుకు కందుకూరు పట్టణంతో పాటు పరిసర గ్రామాల నుంచి పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఇంటూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ గ్రామంలో హిందూ, ముస్లిముల ఐక్యత చూస్తుంటే చాలా సంతోషంగా ఉంది. ఈ ఆత్మీయ బంధం ఇలాగే కొనసాగాలని ఆకాంక్షించారు. గ్రామ టిడిపి అధ్యక్షుడు పువ్వాడి వెంకటేశ్వర్లు, షేక్ షరీఫ్, మునీర్, సుభాని, కాలేషా, మహబూబ్ బాషా, పువ్వాడి రామ్మూర్తి, ముప్పరాజు కష్ణారావు, తల్లపనేని రవి బాబు, కంద్రా మాల్యాద్రి పాల్గొన్నారు.



డ్రగ్స్ వ్యతిరేక దినోత్సవం

ప్రజాశక్తి - ఉలవపాడు :ఉలవపాడు జివిఎస్ ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ డ్రగ్స్ వ్యతిరేక దినోత్సవం నిర్వహించారు. గురువారం ఈ కార్యక్రమం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి ఎల్ సుధారాణి అధ్యక్షతన జరిగింది. పలువురు వక్తలు మాట్లాడుతూ యువత మాదక ద్రవ్యాల మత్తులో తమ విలువైన భవిష్యత్తును పాడుచేసుకుంటున్నారన్నారు. యువత ఈ విషయంలో ఎంతో జాగ్రత్త వహించి తమ భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దుకోవాలన్నారు. హాయ్ క్యూ ఎసి కోఆర్డినేటర్ డాక్టర్ సి.హెచ్ మాణిక్యరావు హెల్త్ కప్ కోఆర్డినేటర్ డాక్టర్ బి జాత నూజివీడు సెంటర్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎం బాబురావు పాల్గొని మాట్లాడారు.

మంత్రి 'ఆనం'కు సన్మానం

నెల్లూరు : రాష్ట్ర దేవదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డిని జనసేన పార్టీ జిల్లా నేతలు సత్కరించారు. గురువారం సంతపేట లోని మంత్రి నివాసంలో మర్యాదపూర్వకంగా ఆయన ను కలిశారు. జనసేన నేత నూనె మల్లికార్జున్ యాదవ్ మాట్లాడుతూ రాష్ట్ర దేవదాయ శాఖ మంత్రి ఆనం రామ నారాయణ రెడ్డి సేవలు జిల్లాకు ఎంతో అవసరమని అన్నారు. జిల్లాపై ఆనం కు మంచి అవగాహన ఉందని తెలిపారు. ఆనం హయాంలో జిల్లా ఎంతగానో అభివద్ధి చెందుతుందని ఆయన పేర్కొన్నారు. జనసేన పార్టీ జాతీయ మీడియా అధికార ప్రతినిధి వేములపాటి అజయ్ కుమార్ సూచన మేరకు మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ను కలిసినట్లు చెప్పారు. జనసేన పార్టీ నాయకులు గునుకుల కిషోర్, వై రవి, కె కష్ణారెడ్డి, నాగరత్నమ్మ ,చరణ్ రామ్ ఉన్నారు.

పెండింగ్ కేసుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి : ఎస్‌పి

ప్రజాశక్తి-నెల్లూరు


జిల్లాలో దర్యాప్తు పెండింగ్‌లో ఉన్న గ్రేవ్ కేసులపై సత్వర పరిష్కారానికి ప్రత్యేక దష్టి సారించాలని, పోలీసు దర్యాప్తు పారదర్శకంగా నిర్వహించి బాధితులకు న్యాయం చేయాలని ఎస్‌పి కె.ఆరీఫ్ హఫీజ్ పోలీసు సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు గురువారం నగరంలోని ఉమేష్‌చంద్రా కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా పోలీసు అధికారులతో నెలవారీ నేర సమీక్షా సమావేశం నిర్వహించారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ నేర సమీక్షలో భాగంగా సిడి ఫైల్స్ క్షుణ్ణంగా పరిశీలించామన్నారు. జిల్లాలో నమోదు అయిన మిస్సింగ్ కేసులను ప్రత్యేక బందాలను ఏర్పాటు చేసి వెంటనే ఛేధించాలని ఆదేశాలు జారీ చేశామన్నారు. హత్య, పోక్సో కేసులలోని ముద్దాయిలపై తప్పక షీట్స్ ఓపెన్ చేయాలని సిబ్బందికి సూచనలు చేశారు. ఈ నెల 29 న జరగనున్న నేషనల్ లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించిన చేశారు. లోక్ అదాలత్ ద్వారా సత్వర, శాశ్వత మరియు ఆమోదయోగ్యమైన పరిష్కారం లభిస్తుందని కక్షదారులకు తెలియజేయాలన్నారు. భారత ప్రభుత్వం ప్రస్తుత సమాజానికి అనుగుణంగా మార్పులు చేసి వాటి స్థానాలలో భారతీయ న్యాయ సంహిత (బిఎన్ఎస్), భారతీయ నాగరిక సురక్ష సంహిత (బిఎన్ఎస్ఎస్), భారతీయ సాక్ష్య అధినియం (బిఎస్ఏ) అను నూతన చట్టాలలో మార్పులు, చేర్పులను క్షుణ్ణంగా వివరించి, సందేహాలను నివత్తి చేశారు.పోలీసు స్టేషన్ల వారీగా ప్రత్యేక బందాలు ఏర్పాటు చేసి ప్రాపర్టీ నేరాల్లో నిందితులను త్వరగా ఛేధించి, రికవరీ శాతాన్ని పెంచాలన్నారు. అనంతరం జిల్లాలో పెండింగ్ లో ఉన్న గ్రేవ్ , నాన్ గ్రేవ్ కేసులు తదితర కేసుల వివరాలు వెల్లడించారు. సమీక్షలో అడిషనల్ ఎస్‌పి (అడ్మిన్), (క్రైమ్స్), (ఎఆర్), లీగల్ అడ్వైజర్, జిల్లా పోలీసు అధికారులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎస్‌పి

భూ ఆక్రమణలపై ప్రత్యేక దృష్టి

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు :ప్రభుత్వ భూముల ఆక్రమణలపై టిడిపి ప్రభుత్వం ప్రత్యేక దష్టి సారించింది.దీంతో ఆక్రమణదారుల గుండెల్లో గుబులు పుడుతోంది. వైసిపి ప్రభుత్వ పాలనలో మండలంలోని పలు పంచాయతీల్లో ప్రభుత్వ భూములు, ప్రయివేటు లే అవుట్లలో ప్రజాప్రయోజనాల కోసం కేటాయించిన స్థలా లు, రోడ్డు పోరంబోకు భూములు, చెరువు పోరంబోకు భూములు చాలా వరకు ఆక్రమ ణలకు గురైయ్యాయి. ఈ నేపథ్యంలో అధికారంలోకి వచ్చి న టిడిపి ప్రభుత్వం అక్రమణలపై ప్ర త్యేక దష్టి పెట్టింది. వరి గొండ పంచాయతీలో టిడిపి నాయ కులు కోడూరు శ్రీని వాసులు రెడ్డి (వరిగొండ చినబాబిరెడ్డి) చొరవతో ప్ర భుత్వ భూముల ఆక్రమణల గుర్తిం పు ప్రక్రియను అధికారులు చేపట్టారు. నెల్లూరు నగరానికి చెందిన కొందరు రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులు ఈ ప్రాంతంలో 16 ఎకరాల్లో మదర్ ల్యాండ్ పేఉతో లేఅవుట్ ని ర్మించారు. అయితే ఈ ప్రాంతంలో స ర్వే నెంబరు 1089లో 2.12 ఎకరాల ఇరిగేషన్ శాఖకు చెందిన కాలువ పోరంబోకు భూమి ఉంది. అందులో ఎకరా భూమిని రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఆక్రమించి ప్రహరీని ర్మించారు. ఈ ప్రాంతంలో ప్రయివేట్ భూములకు ఎంతో విలువ వుందని స్థానికులు చెబుతున్నారు. అంటే ఒ క ఎకరం రూ. కోటిన్నర నుంచి 2 కో ట్లకుపైగా ధర ఉందని చెబు తున్నారు. ఏదేమైనా కొత్తగా కొలువు దీరిన టిడిపి ప్రభుత్వం ప్రభుత్వ భూముల ఆక్రమణలపై ప్రత్యేక దృష్టిసారించడంపట్ల హర్షం వ్యక్తమవుతోంది.



సీజనల్ వ్యాధుల నివారణపై అవగాహన

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు :సీజనల్, అంటువ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఎంపిడిఒ బాలాజీ సూచించారు. గురువారం తోటపల్లిగూడూరు వెలుగు కేంద్రంలో డయేరియాపై అవగాహన కార్యక్రమం వెలుగు కార్యాలయంలో నిర్వహించారు. వివిధ శాఖల అధికారులతో జరిగిన ప్రత్యేక సమావేశంలో బాలాజీ మాట్లాడారు. అంటు వ్యాధులు ప్రబలకుండా అన్ని శాఖల సిబ్బంది సమన్వ యంతో పని చేయాలని తెలిపారు. ఇంజినీరింగ్ అసిస్టెంట్లు తాగునీటి నాణ్యతా పరీక్షలు క్రమం తప్పకుండా నిర్వహించాలని ఆర్ డబ్ల్యూఎస్ ఇంజనీర్ నాగరాజు సూచించారు. పారిశుద్ధ్య నిర్వహణ కార్యక్రమాలు నిరంతరం కొన సాగించాలని పంచా యతీ విస్తరణ అధికారి నారా యణరెడ్డి చెప్పారు. ఆరోగ్య సూత్రాలను ప్రజలకు విద్యార్థులకు తప్పనిసరిగా తెలియ జేయాలని ఏపిఎం శైలజ సూచించారు. సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా వేడి చేసి చల్లార్చిన మంచినీటిని తాగడం అలవాటు చేసుకోవాలని డాక్టర్ నరేంద్ర, డాక్టర్ భానుప్రియ, డాక్టర్ సింధు మేఘనలు సూచించారు. మండల విద్యాశాఖ అధికారి 2. జయరామనా యుడు, ఐ.సి.డి.ఎస్. సూపర్వైజర్ రంగమ్మ ఉన్నారు.

అభివృద్ధి పనులపై 'ఇంటూరి' సమీక్ష

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరును ఆదర్శ మునిసిపాలిటీగా తీర్చిదిద్దే లక్ష్యంతో అధికారులు, నాయకులు పనిచేయాలని ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు పేర్కొన్నారు. ఎంఎల్ఎగా గెలిచిన తర్వాత మున్సిపల్ కార్యాలయంలోకి గురువారం మొదటిసారిగా అడుగుపెట్టిన ఎంఎల్ఎ నాగేశ్వరరావు వివిధ విభాగాల అధికారులతో సమీక్ష నిర్వహించారు. అభివద్ధి పనులు, సమస్యలపై ముందుగా అధికారులు, నేతలతో చర్చించి, పలు సూచనలు చేశారు. ఎంఎల్ఎ మాట్లాడుతూ మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ సహకారంతో ఆరు నెలల లోపు మున్సిపాలిటీకి ఎన్నికలు నిర్వహించి అభివద్ధిని పరుగులు పెట్టిస్తామని తెలిపారు. అభివద్ధి పనులకు సంబంధించి తక్షణమే ప్రతిపాదనలు సిద్ధం చేయాలని కమిషనర్ కెవి కష్ణారెడ్డికి సూచించారు. శ్మశానాల్లో మౌలిక వసతులు సరిగా లేవని, దహన సంస్కారాలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని నాయకులు ప్రస్తావించగా ఎంఎల్ఎ అక్కడి నుంచే మున్సిపల్ శాఖ మంత్రి నారాయణతో ఫోన్లో మాట్లాడారు. ప్రతిపాదనలు తయారు చేసి పంపిస్తే ప్రాధాన్యత క్రమంలో నిధులు విడుదల చేస్తానని మంత్రి హామీ ఇచ్చారు.అనంతరం మార్కెట్ సెంటర్ లో ఉన్న అన్న క్యాంటీన్ ను ఎమ్మెల్యే పరిశీలించారు. ప్రస్తుతం జరుగుతున్న పనులను త్వరగా పూర్తి చేయాలని సూచిస్తూ అతి త్వరలోనే క్యాంటీన్ పునరుద్ధరిస్తామని ఆయన చెప్పారు. పట్టణ టిడిపి అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు ,మాజీ కౌన్సిలర్లు మహర్షి శ్రీను, ఉప్పుటూరి శ్రీను, చదలవాడ కొండయ్య, నాదేళ్ల కోటేశ్వరరావు, వి రవి చంద్ర ఉన్నారు.



అన్న క్యాంటీన్ నిర్మాణ పనులు పరిశీలిస్తున్న ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు

'గురుకులం' ఉపాధ్యాయుల వినతి

ప్రజాశక్తి-నెల్లూరు :చాలీచాలని జీతం వస్తున్నా.. గిరిజన గురుకుల బిడ్డల అభ్యున్నతి కోసం దాదాపుగా పదేళ్ల నుంచి పనిచేస్తున్నాం.. మా ఉద్యోగాలను డి ఎస్ సి లో కలవపొద్దు సుమారు 175 మంది గిరిజన గురు కుల పిఈటి,టిజిటి టీచర్లు వాపోయారు. గురువారం నగరంలోని జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ ని వారి కార్యాలయంలో వారు కలిసి తమ సమస్యలను వివరించి వినతిపత్రం అందజేశారు. తమ సమస్యలను డిప్యూటీ సిఎం పవన్‌కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్లాలన్నారు. 2016 సంవత్సరంలో ఔట్సోర్సింగ్ కింద గిరిజన గురుకుల నియామకం జరిగిందని అందులో 250 మంది ఉత్తీర్ణులు దాదాపు పది సంవత్సరాల నుంచి గిరిజన గురుకుల పిల్లలకి పాటలు చేప్తూ జీవితం సాగిస్తున్నామన్నారు. ప్రభుత్వం విడుదల చేసిన మెగా డీఎస్సీలో ఈ ఉద్యోగాల నోటిఫికేషన్ వేయడం వల్ల మేము ఉద్యోగాలు కోల్పోయి వీధిన పడతామని,ఈ విషయాన్ని పవన్ కళ్యాణ్ గారి దష్టికి తీసుకువచ్చి తమకు న్యాయం చేయాలని అభ్యర్థించారు. జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ తో గిరిజన గురుకుల టీచర్లు కే శ్రీనివాసులు,కెవి రమణయ్య, సురేఖ, అనిత,సుజాత దేవి ఈశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

ప్రమాద బీమా చెక్కు అందజేత

ప్రజాశక్తి-నెల్లూరు :యాక్సిడెంట్ లో మృతిచెందిన హోంగార్డు కుటుంబ సభ్యులకు ప్రమాద బీమా కింద రూ. 34 లక్షల చెక్కును ఎస్పి కె.ఆరీఫ్ హఫీజ్ అందజేశారు. గురువారం ఎస్పి కార్యాలయంలో నిర్వహించిన ఓ కార్యక్రమంలో ఈ చెక్కు ను అందజేశారు. ఎస్పి మాట్లా డుతూ వేదాయపాళెం పోలీసు స్టేషన్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న హెజ్‌జి- 210 వి.వెంకటేశ్వర్లు మార్చి నెలలో జరిగిన రోడ్డు ప్రమా దంలో మృతి చెందారన్నారు. ఈ నేపథ్యంలో ప్రమాద బీమా కింద మృతుని భార్య కృష్ణవేణికి రూ.34 లక్షల చెక్కును అందజేస్తున్నట్లు తెలిపారు. మృతుని కుటుంబ యోగక్షేమాలు, ప్రస్తుత పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ప్రమాద బీమాగా అందజేసి నగదును భవిష్యత్తును దృష్టిలో పెట్టుకోని జాగ్రత్తగా వినియోగించుకోవాలని సూచన చేశారు. ఎస్పి కార్యాలయ సూపరింటెండెంట్ ఖతీజా, యాక్సిస్ బ్యాంక్ అధికారులు, హెచ్1 గుమస్తా అంజనీ కుమార్, హెూంగార్డు యూనిట్ సిబ్బంది, మతుని కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.




మట్టి నమూనాలపై అవగాహన

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు :మట్టి నమూనాలు సేకరించేటప్పుడు కొన్ని జాగ్రత్తలు పాటించాలని ఎడిఎ రాజ్ కుమార్ తెలిపారు. గురువారం మండలంలోని పాపిరెడ్డిపాలెం గ్రామంలో వ్యవసాయ పద్ధతులపై రైతులకు శిక్షణ కార్యక్రమం జరిగింది. మండల వ్యవసాయ శాఖాధికారి వి.వి శిరీష రాణి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో రాజ్ కుమార్ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మట్టి నమూనాలు చెట్లు కింద తీయకూడదని తెలిపారు. గ్రామ వ్యవసాయ సహాయకులు, రైతులు, వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

ఎంహెచ్ స్మారక ఉత్తమ జర్నలిస్టు అవార్డు-2024

ఎంట్రీలకు ఆహ్వానం

ప్రియమైన మిత్రులారా!



ప్రజాశక్తి దిన పత్రిక వ్యవస్థాపక సంపాదకులు మోటూరు హనుమంతరావు స్మృత్యర్థం పాత్రికేయ రంగంలో ఉత్తమ కృషి చేసిన జర్నలిస్టులను సత్కరించేందుకు ఎంహెచ్ స్మారక ఉత్తమ జర్నలిస్టు అవార్డును నెలకొల్పి రెండు దశాబ్దాలు దాటింది. కోవిడ్ కాలం మినహా ప్రతి యేటా క్రమం తప్పకుండా ఈ పురస్కారాన్ని ప్రజాశక్తి సాహితీ సంస్థ అందజేస్తూ వస్తున్నది. 2024 సంవత్సరానికి ఉత్తమ జర్నలిస్టు అవార్డు కోసం ఎంట్రీలను ఆహ్వానిస్తున్నది. సీనియర్ పాత్రికేయులు తెలకపల్లి రవి అధ్యక్షతన నాగార్జున యూనివర్సిటీ జర్నలిజం విభాగం అధిపతి ప్రొఫెసర్ జి అనిత, సీనియర్ జర్నలిస్టు నల్లి ధర్మారావుతో కూడిన త్రిసభ్య కమిటీ ఈ ఏడాది అవార్డు కోసం ఏదేని అంశంపై మానవాసక్తికర వార్తా కథనాలను ఎంట్రీలుగా ఆహ్వానించాలని నిర్ణయించింది. 2023 మే 1నుంచి 2024 జూన్ 18వ తేదీ వరకు తెలుగు దిన పత్రికల్లో ప్రచురితమైన మానవాసక్తికర కథనాలను మాత్రమే పంపాలి. ఉభయ తెలుగు రాష్ట్రాలకు చెందిన జర్నలిస్టులు ఎంట్రీలు పంపవచ్చు. ఎంట్రీతోపాటు ఇది నా సొంత రచన, ఎవరినీ అనుకరించినది కాదు అని స్వీయ ధ్రువీకరణ పత్రం జతచేసి పంపాలి. ఒక వ్యక్తి రెండు కథనాలకు మించి పంపకూడదు. తమ దృష్టికి వచ్చిన ఇతరుల కథనాలను ఎవరైనా సూచించవచ్చు కూడా. ప్రజాశక్తి సంస్థ జర్నలిస్టులు ఈ విభాగంలో పంపనవసరం లేదు. ఎంట్రీలు 2024 జులై 18 నాటికల్లా మాకు అందేట్లు చూడాలి. కవర్‌పై 'ఎం హెచ్ స్మారక ఉత్తమ జర్నలిస్టు అవార్డు-2024 కోసం' అని స్పష్టంగా పేర్కొనాలి. ఇ-మెయిల్ ద్వారా కూడా పంపవచ్చు. అవార్డు విజేతకు 2024 ఆగస్టులో జరిగే ఎంహెచ్ స్మారకోపన్యాస సభలో జ్ఞాపిక, రూ.10 వేలు నగదు ఇచ్చి సముచిత రీతిలో సత్కరించడం జరుగుతుంది.

ఎంట్రీలు పంపాల్సిన చిరునామా

ప్రజాశక్తి సాహితీ సంస్థ,
ప్రజాశక్తి భవనం, అమరారెడ్డి కాలనీ,
తాడేపల్లి, గుంటూరు జిల్లా,
పిన్‌కోడ్-522501, ఇ మెయిల్
అడ్రస్: psmhaward@gmail.com

కార్యదర్శి

(ఎంవిఎస్ శర్మ)
ప్రజాశక్తి సాహితీ సంస్థ

గర్భిణులు, బాలింతలు పౌష్టికాహారం తీసుకోవాలి

ప్రజాశక్తి-కావలి.

సమాజంలో గర్భిణులు, బాలింతలు, మహిళలు సమతుల్యమైన ఆహారం తీసుకొని రక్త హీనతను అధిగమించి ఆరోగ్యంగా ఎదగాలని లోక్ అదాలత్ సభ్యులు ఎం.మాల కొండా రెడ్డి పేర్కొ న్నారు .పట్టణం లోని గాయత్రి నగర్ అంగన్ వాడీ కేంద్రం ఆవర ణలో డాక్టర్'రామ్ సెంటర్ ఆధ్వర్యంలో గురు వారం దేశ భక్తుడు వందే మాతరం రచయిత బంకిం చంద్ర ఛటర్జీ పుట్టినరోజు సందర్భంగా మహిళలకు , గర్భిణులకు ఐరన్ టానిక్లు ఉచితంగా పంపిణీ చేశారు. మాలకొండా రెడ్డి మాట్లాడుతూ పేద వారు కష్ట జీవులు విటమిన్స్, మినరల్స్, మాంస కృతులు, ఆకు కూరలు అధికంగా తీసుకొని సంపూర్ణ ఆరోగ్య వంతులుగా ఉండాలని కోరుకున్నారు. డాక్టర్ "రామ్ సెంటర్ చైర్మన్ దొడ్డ మనోహర్ రెడ్డి ఉచితంగా టానిక్లు, స్వీట్లు పంపిణీ చేశారు.కార్యక్రమంలో మహిళా పోలీస్ పవని కుమారి, అంగన్ వాడీ కార్యకర్తలు ఏ. మంజుల, కే.అరుణ, ఎస్.శ్యామల, గర్భిణులు, బాలింతలు పాల్గొన్నారు.


పౌష్టికాహారం అందజేస్తున్న దృశ్యం

లింగ నిర్ధారణ నిషేధిత చట్టంపై అవగాహన

ప్రజాశక్తి-కావలి

సమాజంలో ఆడ,మగ శిశువుల మధ్య వివక్షతను విడనాడి లింగ నిర్ధారణ నిషేధిత చట్టంపై అవగాహన పెంచుకోవాలని ప్రభుత్వ డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ ప్రతిభ పేర్కొన్నారు .గురువారం కావలి ఏరియా ప్రభుత్వ వైద్యశాల సమావేశ మందిరంలో కావలి డివిజన్ లింగ నిర్ధారణ నిషేధిత చట్టం సలహా కమిటీ సమావేశం జరిగింది. ఈసందర్భంగా.ఆమె మాట్లాడుతూ భ్రూణ హత్యలను నివారించి ఈ చట్టం పట్ల అవగాహన పెంచుకోవాలని కోరారు. జిల్లాహెల్త్ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ శ్రీనివాస రావు, రీజనల్ లింగ నిర్ధారణ నిషేధిత చట్టం సలహా కమిటీ సభ్యులు ఎం.మాలకొండారెడ్డి కలిసి మాట్లాడుతూ సమాజంలో స్కానింగ్ సెంటర్లలో కాని వైద్యశాలలో కాని లింగ నిర్ధారణ పరీక్షలు చేయడం నేరం అన్నారు. ఎవరైనా సరే భ్రూణ హత్యలకు పాల్పడ కూడదని తెలిపారు.లింగ నిర్ధారణ నిషేధిత చట్టం పై అవగాహన పెంచుకొని, ఆడ, మగ శిశువుల మధ్య వివక్ష లేకుండా బిడ్డలను పెంచాలన్నారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డిప్యూటీ డిఎంఅండ్ హెచ్ఓ

ప్రధానోపాధ్యాయులకు వర్క్‌షాప్

ప్రజాశక్తి-సంగం

స్థానిక వెలుగు కార్యాలయంలో ఎంఇఒ జానకిరామ్ విద్యా ప్రవేశ అనే కార్యక్రమం పై మండలంలోని 57 పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు వర్క్ షాప్ నిర్వహించారు.ఈ సందర్భం గా బడి బయట పిల్లలను గుర్తించి.. తల్లిదండ్రులను ప్రో త్సాహ ంచే విధంగా అవగా హన కల్పిం చాలని సూచించారు. పాఠశాలల్లో వినూత్నమైన కార్యక్రమాలు చేపట్టి విద్యార్థులు ఆకర్షించాలని తెలిపారు.ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల ఎన్రోల్మెంట్ పెంచడమే లక్ష్యంగా కృషి చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఎంఇఒ 2 మల్లయ్య, జెడ్పి హైస్కూల్ ప్రధానో పాధ్యాయులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎంఇఒ

డయేరియా నివారణపై అవగాహన

ప్రజాశక్తి-సంగం

స్థానిక తొగటపాలెం అంగన్‌వాడీ స్కూల్లో ఐసిడిఎస్ సిడిపిఒ సునీలత డయేరియా నిర్మూలనపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులకు పరిశుభ్రతను గురించి తెలియ జేస్తూ చేతులు శుభ్రం చేయడంపై అవగాహన కల్పిం చారు. అనంతరం గర్భిణులకు డయేరి యా నిర్మూలనకు తీసుకో వాల్సిన జాగ్రత్తలపై ఇంటింటికి వెళ్లి పలు సూచనలు చేశారు. డయేరియా నిర్మూలనే లక్ష్యంగా చర్యలు తీసుకుం టున్నామని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్ పద్మావతి, తదితరులు పాల్గొన్నారు.

విద్యా ప్రవేశం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

ప్రజాశక్తి-కోవూరు

విద్య ప్రవేశ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కావలి డివిజన్ ఉప విద్యాశాఖ అధికారి రఘురామయ్య అన్నారు. మండలంలోని ప్రాథమిక .ప్రాథమిక ఉన్నత పాఠశాలలో ప్రధాన ఉపాధ్యా యులతో గురువారం సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా మాట్లా డుతూ ప్రతి పాఠశాలలో నమోదు పెంపుదలకు లక్ష్యాలు నిర్దేశిం చుకుని బడి ఈడు పిల్లలందరూ ప్రభుత్వ పాఠశాలలో చేర్పించే విధంగా ప్రధాన ఉపాధ్యాయులు అందరూ ప్రణాళికలు ఏర్పాటు చేసుకొని పాఠశాలల్లో అమలు పరచాల న్నారు..అమలు చేసిన .అంశాలన్నిటిని కూడా దీక్ష యాప్ లో .అప్లోడ్ చేయాలని సూచించారు. ప్రతి ఒక్కరూ విద్య ప్రవేశ .కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి జి.వసంతకుమారి, .రిసోర్స్ పర్సన్‌గా .తాటిపర్తి వెంకటేశ్వర్లు వ్యవహరించారు. .అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు సిఆర్ఎంటిలు సిఆర్పిలు, తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న విద్యాశాఖాధికారి రఘురామయ్య

ఎంఎల్ఎ 'కాకర్ల'ను కలిసిన మట్ల బ్రదర్స్

ప్రజాశక్తి-ఉదయగిరి

ఉదయగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే కాకర్ల సురేష్‌ను మట్ల బ్రదర్స్ రామయ్య, లక్ష్మయ్యలు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. మొట్టమొదటిగా ఉదయగిరి నియోజకవర్గంకు వచ్చి శ్రీ వెంగమాంబ బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ను కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాకర్ల సురేష్ మాట్లాడుతూ అమ్మవారి దయవల్ల నియోజకవర్గంలోని అన్ని వర్గాల ప్రజలు నన్ను ఆదరించారని వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా నియోజక వర్గం అభివృద్ధి ధ్యేయంగా ముందుకు సాగుతామన్నారు. ముఖ్యంగా అత్యంత వైభవంగా జరుగుతున్న ఈ బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులు అమ్మవారిని దర్శించుకొని ప్రశాంతంగా తమ తమ ప్రాంతాలకు చేరాలన్నారు. అందుకు తగ్గట్టుగా ఆలయ నిర్వాహకులు ఆర్‌టిసి వారు ప్రభుత్వ వాహనాలు పోలీస్ సిబ్బందితో గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారన్నారు.

ఎరువుల దుకాణాల్లో తనిఖీ

ప్రజాశక్తి-ఉదయగిరి

జిల్లా వ్యవసాయ శాఖ ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు పట్టణంలోని పలు ఎరువుల దుకాణాలను గురువారం జిల్లా ఏడిఏ అధికారి శ్రీనివాసులు, ఏఓ మోహన్ తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా వారు దుకాణంలో స్టాక్ నిల్వలు పురుగుమందుల వివరాలు విత్తనాలు ఎరువుల నిల్వలు తదితర రికార్డులను పరిశీలించారు. అనంతరం దుకాణ యాజమానులు విధిగా కొనుగోలు చేసే రైతులకు బిల్లులు ఇవ్వాలని ఎప్పటికప్పుడు స్టాక్ నిల్వలు రిజిస్టర్ మెయింటినెన్స్ చేయాలన్నారు. పలు సూచనలు సలహాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏడిఏ చెన్నారెడ్డి, ఏఓలు ఆంజనేయులు నాయక్ సుబ్బారెడ్డి ఏఈఓ నారాయణ పాల్గొన్నారు.

మా ప్రభుత్వం చెప్పింది చేసింది..!


మాట్లాడుతున్న మంత్రి ఆనం రామనారాయణరెడ్డి

..జూలై1 ఇంటింటికి పింఛన్ పంపిణీ
..వలంటీర్ల సేవలు ఇప్పుడు అవసరం లేదు
..మంత్రి ఆనం రామానారాయణరెడ్డి

ప్రజాశక్తి-నెలూరు ప్రతినిధి

" మా ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలకు అనుగుణంగా పనిచేస్తుంది. జూలై1 ఇంటింటికి వెళ్లి సచివాలయ సిబ్బంది పింఛన్ ఇస్తారు" అని దేవదాయశాఖ మంత్రి ఆనం రామనారా యణరెడ్డి అన్నారు. గురువారం నగరంలోని సంతపేటలోని క్యాంపు కార్యాల యంలో పాత్రికేయుల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన కూటమి ప్రజా ప్రభుత్వం ఆధ్వర్యంలో జూలై ఒకటో తేదీ నుంచి రూ.4 వేలు ఎన్‌టిఆర్ భరోసా పింఛన్ పంపిణీ చేయడానికి అధికారులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలోని 65 లక్షల మంది పింఛన్ దారులకు గత ప్రభుత్వం రూ. 2700 కోట్లు ఖర్చు చేయగా, తమ ప్రభుత్వం ఈ నెలలో రూ.4400 కోట్లు రెట్టింపు మొత్తాన్ని పింఛన్లకు మంజూరు చేసిందని తెలిపారు. గ్రామ సచివాలయ సిబ్బంది, ఎంపిడిఒ కార్యాలయం సిబ్బంది పంపిణీ చేస్తారని తెలిపారు. ప్రస్తుతం వలంటీర్లు సేవలను తమ ప్రభుత్వం ఉపయోగించడం లేదన్నారు. ఇప్పటికే రాజీనామా చేసిని వలంటీర్లు , ఉన్న వలంటీర్లను ఏం చేయాలని విషయమై ముఖ్యమంత్రి నిర్ణ యం తీసుకోవాల్సి ఉందన్నారు. జూలై 1న ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 6 గంటలకూ పూర్తి చేయడానికి అధికారులకు ఆదేశాలు ఇచ్చామన్నారు. ఎక్కడైనా కొద్దిగా నిలిచినా మరుసటి రోజు అందిస్తా మన్నారు. గత ప్రభుత్వం వలంటీర్లు లేకపోతే పింఛన్ ఇవ్వలేమని చెప్పేదని, తమ ప్రభుత్వం ఇచ్చి చూపిస్తుందని భరోసా ఇచ్చారు. గతంలో ఉన్న రూ.3 వేల పింఛన్‌ను రూ.4వేలు కలిపి రూ.7 వేలు ఇస్తామన్నారు. జిల్లాలో మొత్తం 3.19 లక్షల మంది లబ్ధిదారులకు రూ. 218 కోట్లు పంపిణీ చేస్తామన్నారు. వృద్ధాప్య, వితంతు, చేనేత, కల్లుగీత, మత్స్యకార, ఒంటరి మహిళలు, డప్పు కళాకారులు తదితర పింఛన్ల మొత్తాన్ని రూ.3 వేల నుంచి రూ.4వేలకు పెంచుతున్నట్లు చెప్పారు. వికలాంగులు, క్షయ వ్యాధిగ్ర స్తులకు ఇస్తున్న పింఛన్‌ను రూ. 3 వేల నుంచి రూ.6 వేల రూపాయలకు పెంచడం జరిగిందన్నారు. అదేవిధంగా పూర్తి అంగవైకల్యంతో బాధపడుతున్న వికలాంగులకు ఇస్తున్న రూ.5 వేల పింఛన్ ను రూ.15 వేలకు పెంచినట్లు చెప్పారు. కిడ్నీ, లివర్, ఎలిఫెంటాసిస్ వంటి దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారికి ఇస్తున్న పింఛన్‌ను రూ.5 వేల నుంచి రూ.10 వేలకు పెంచినట్లు చెప్పారు .రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీల్లో భాగంగా మెగా డిఎస్‌సి ద్వార 16,350 పోస్టులు, ల్యాండ్ టైటిలింగ్ చట్టం రద్దు, సిల్క్ డెవలప్‌మెంట్ శిక్షణ కేంద్రాలు పునరుద్ధరణ వంటి కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. తిరుమలలో గత ప్రభుత్వం అనేక అరచకాలు చేసింది. ఇందుకు పాల్పడిన అధికారులను సిఎం బదిలీ చేశారన్నారు. తిరుమల నుంచే ప్రభుత్వ ప్రక్షాళన ప్రారంభించారన్నారు. తిరుమలలో భక్తులకు అవసరమైన అన్ని ఏర్పాట్లను తమ ప్రభుత్వం చేపడుతుందని తెలిపారు. ప్రతి సంవత్సరం రాష్ట్రంలో 310 ఇంజినీరింగ్ కాలేజీలు, 1400 డిగ్రీ కాలేజీలు, 267 పాలిటెక్నిక్ కాలేజీలు, 516 ఐటీఐ కాలేజీల నుంచి దాదాపు 4.4 లక్షల యువత ఆయా కోర్సులను పూర్తి చేసుకొని బయటకు వస్తున్నారన్నారు. యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలను కల్పించడమే ప్రభుత్వ సంకల్పంగా ఆంధ్రప్రదేశ్ నైపుణ్య సెన్సెస్-2024 నిర్వహణకు తొలి మంత్రి మండలిలోనే ఆమోదం తెలిపిందన్నారు. రాష్ట్రం లోని పేదవారి ఆకలి దప్పులను తీర్చే లక్ష్యంతో సబ్సిడీ ధరకు నాణ్యమైన ఆహారాన్ని అందించేందుకు రాష్ట్రవ్యాప్తంగా 203 అన్నా క్యాంటీన్‌లను పున: ప్రారంభించేందుకు చర్యలు తీసుకున్నా మన్నారు. తొలి దశలో 183 అన్నా క్యాంటీన్లను ఒకేసారి ప్రారంభించాలని నిర్ణయించినట్లు చెప్పారు. మిగిలిన 20 క్యాంటీన్లను కూడా తదుపరి దశలో ప్రారంభించనున్నట్లు మంత్రి చెప్పారు. రాష్ట్రంలో 27 వేల ఆలయాలు ఉండగా, అందులో 7వేల పెద్ద ఆలయాలు శ్రీశైలం, శ్రీకాళహస్తి, కాణిపాకం, విజయవాడ, సింహాచలం, అన్నవరం, అరసవెల్లి, ఒంటిమిట్ట ఆలయాలు అత్యంత ప్రసిద్ధి చెందినవని చెప్పారు. ఈ ఆలయాల్లో అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించనున్నట్లు చెప్పారు. దేవాలయాల్లో ధూప దీప నైవేద్యాల ఖర్చుల నిమిత్తం గతంలో ఇస్తున్న రూ.5000ను రూ.10 వేలకు పెంచేలా ప్రతిపాదనలను సిఎం దృష్టికి తీసుకెళ్ల నున్నట్లు చెప్పారు. ఈ సమావేశంలో బొల్లినేని గిరినాయుడు, కాటంరెడ్డి రవీంద్రరెడ్డి, ఆనం రంగమ యూర్‌రెడ్డి పాల్గొన్నారు.

ముగిసిన వెంగమాంబ బ్రహ్మోత్సవాలు

ప్రజాశక్తి-ఉదయగిరి

అందరి కోర్కెలు తీర్చే శ్రీ వెంగమాంబ బ్రహ్మోత్సవాలు గురువారంతో ముగిశాయి. ఉదయం వేకువజాము నుండే అర్చకులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించగా ప్రత్యేక అలంకరణలతో భక్తులకు అమ్మవారు దర్శనమిచ్చారు. అనంతరం ఇతర రాష్ట్రాల నుండి అమ్మవారి మొక్కలు మొక్కుకున్న భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి పొంగలు పెట్టి నైవేద్యం ను అమ్మవారికి సమర్పించి వారి మొక్కలను తీర్చుకున్నారు. రాష్ట్రస్థాయిలో ఎడ్ల పోటీలు నిర్వహించడంతో 9 జతలు పాల్గొనడంతో గత ఏడాది కన్నా ఈ ఏడాది ఇతర జిల్లాల నుండి అధిక సంఖ్యలో పోటీపడేందుకు ఎడ్ల పోటీల నిర్వాహకులు రావడం తో పోటీ దారుల్లో ఉత్సాహం నెలకొంది అందుకు తగ్గట్టుగా ఆలయ నిర్వహణ పాల్గొన్న ప్రతి ఒక్కరికి బహుమతులు అమ్మవారి ప్రతిమలు సన్మానం చేశారు. మొదటి బహుమతి 50 వేల నగదును నంద్యాలకు చెందిన పోటీదారులకు ఆలయ ఈవో ఉషాశ్రీ కమిటీ నిర్వాహకులు అందజేశారు. రెండో బహుమతి కడప జిల్లాకు చెందిన 45 వేల నగదును మూడో బహుమతి తాడేపల్లి జిఎన్ టి కి చెందిన పోటీదారులకు 40వేలు నాలుగవ బహుమతి ప్రకాశం జిల్లాకి చెందిన పోటీదారులకు 30వేలు నగదును వారు అందజేశారు. మిగతా ఐదు మందికి 25వేలు 20 వేలు 15వేలు 10 వేలు 7వేలు నగదును శ్రీ వెంగమాంబ ప్రతిమలు అందజేసి శాలవాళ్లతో సత్కరించారు.



ఎంఎల్ఎ 'కాకర్ల'కు ఆహ్వానం

ప్రజాశక్తి-వరికుంటపాడు

మండలంలోని తూర్పు రొంపిదొడ్ల గ్రామంలో చల్లా వంశస్థుల ఆరాధ్య దైవంగా పిలవబడేటువంటి శ్రీ మానసాదేవి అమ్మవారి 10వ వార్షికోత్సవ బ్రహ్మోత్సవాలకు హాజరుకావాలని ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్‌ను కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావును, మాజీ శాసనసభ్యులు కంభం విజయరామిరెడ్డిలను ఆలయ కమిటీ సభ్యులు చల్లా యజ్ఞేశ్వర రావు, చల్లా తిరపతయ్య, వార్షికోత్సవ కరపత్రాన్ని అందజేసి ఆహ్వానించారు. ఈ బ్రహ్మోత్సవాలు ఈనెల 28నుంచి 30వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాకర్ల సురేష్ మాట్లాడుతూ మానసాదేవి బ్రహ్మోత్సవాలకు తప్పనిసరిగా హాజరవుతానని తమని ఆహ్వానించినందుకు కమిటీ సభ్యులను అభినందించారు. ఎమ్మెల్యేలను ఆహ్వానించిన వారు కూండ్ల లక్ష్మీనరసయ్య, చల్లా తిరపతయ్య, చల్లా నాగయ్య, కుండ్ల అవినాష్ చౌదరి, చల్లా మాల్యాద్రి తదితరులున్నారు.


ఆహ్వాన పత్రిక అందజేస్తున్న దృశ్యం

బ్యాంకు ఖాతాలకు ఈకెవైసి తప్పనిసరి

ప్రజాశక్తి కోవూరు

మండలంలోని రైతులు తమ బ్యాంకు ఖాతాలకు తప్పనిసరిగా ఈ కెవైసి .ఆధార్ లింక్ చేయించుకోవాలని మండల వ్యవసాయ శాఖ అధికారిని సిహెచ్ ఎస్.లక్ష్మి తెలిపారు. ఈ సందర్భంగా గురువారం ఆమె మాట్లాడుతూ పి ఎం కిసాన్ లబ్ధిదారులకు 2022సంవత్సరం నుండి కేంద్ర ప్రభుత్వం ఈ కేవైసీని తప్పనిసరి చేసిందన్నారు .లింకు చేసుకుంటేనే రైతులకు ప్రభుత్వ పథకాలు అందుతాయని తెలియజేశారు. అంతేకాకుండా మండలంలోని రైతులందరూ సి సి ఆర్ సి కార్డును అందిస్తున్నట్లు తెలిపారు..సాగు భూమి లేని కౌలు రైతులు మాత్రమే ఈ పథకానికి అర్హులన్నారు. కౌలు రైతులు సంబంధిత విఆర్వోలు .రైతు భరోసా సిబ్బందిని సంప్రదించాలన్నారు. ఈ కార్డు ఉండడం వలన రాష్ట్ర ప్రభుత్వం నుంచి వ్యవసాయ శాఖ ద్వారా అందించే పథకాలు కౌలు రైతులకు అందుతాయని తెలియజేశారు. ఈ అవకాశాన్ని రైతులు వినియోగించుకోవాలని సూచించారు.


మాట్లాడుతున్న వ్యవసాయ అధికారి

7న జరిగే మాదిగ జనజాతరకు తరలిరండి

ప్రజాశక్తి-మర్రిపాడు

ఎంఆర్పిఎస్ పురిటిగడ్డ ఈదుమూడిలో జూలై 7న జరిగే మాదిగ జనజాతర కరపత్రాలను ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఉసురుపాటి బ్రహ్మయ్య మాదిగ ఆవిష్కరించారు. మండలంలో గురువారం ఆయన పత్రికా విలేకరుల సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఏర్పడి జూలై 7 నాటికి 30 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా జనజాతరసభను నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు.199నుండి 2004వరకు ఎస్‌సి వర్గీకరణ జరిగితే మా మాదిగ బిడ్డలకు ఉద్యోగఅవకాశాలురాగా మా సోదరులు కోర్టును ఆశ్రయించగా ఎస్‌సి వర్గీకరణ చేసేందుకు రాష్ట్రలకు అనుమతి లేదని కోర్టు కొట్టివేసిందన్నారు. కృష్ణమాదిగ ఎస్‌సి వర్గీకరణ చేయాలంటూ మాదిగ లను మోసం చేస్తూ ఉద్యమాన్ని మతిలేనిగతి తప్పిన నిర్ణయాలు కారణంగా ఉద్యమాన్ని నీరుకార్చా రన్నారు. ఇటీవల మృతి చెందిన సింగనపల్లికి చెందిన ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు కుంట వెంకట నరసయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయాన్ని అందించి మీ కుటుంబానికి అండగా ఉంటామని వారికి హామీ ఇచ్చారు. ఆయన వెంట రాష్ట్ర కో కన్వీనర్ రమణయ్య మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు బెల్లంకొండ గోపి మాదిగ, జిల్లా కో కన్వీనర్ ఇండ్ల సుధాకర్ మాదిగ, కావలి నియోజకవర్గ ఇన్‌ఛార్జి కాకులూరి మధు మాదిగ, ఆత్మకూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జి చంటయ్య మాదిగ, వెంకటయ్య మాదిగ తదితరులు పాల్గొన్నారు.

ప్రయివేట్ అంబులెన్స్ నూతన కమిటీ ఎన్నిక..

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ప్రయివేట్ అంబులెన్స్ డ్రైవర్లు, ఓనర్లు యూనియన్ అసోసియేషన్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. గురువారం పట్టణంలో (చెర్లో రమణారెడ్డి భవన్) సిపిఎం కార్యాలయంలో ప్రయివేట్ అంబులెన్స్ నూతన కమిటీ ఎన్నిక సిఐటియు యూనియన్ ఆధ్వర్యంలో ఈ కమిటీ ఎన్నుకోవడం జరిగింది. ప్రయివేట్ అంబులెన్స్ డ్రైవర్లు ఓనర్ల యూనియన్ కార్యదర్శిగా సుల్తాన్ బాషా, అధ్యక్షులు పి.షరీఫ్ లను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో అంబులెన్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి శివ, జిల్లా ట్రాన్స్‌పోర్టు యూనియన్ కార్యదర్శిగా సురేష్, సిఐటియు జిల్లా నాయకులు జివి శివప్రసాద్, మండల అధ్యక్షులు ఆత్మకూరు నాగయ్య, కార్యదర్శి కొండమూరి హజరత్తయ్య, సిపిఎం పట్టణ కార్యదర్శి డేవిడ్ రాజు, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న నాయకులు


తెల్లరాయిని పరిశీలిస్తున్న అధికారులు

తెల్లరాయి నిల్వలపై తనిఖీ..

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

చేజర్ల మండలం, కొలపనాయుడు పల్లి గ్రామంలోని తెల్లరాయి స్టాక్ పాయింట్ నిల్వలను గురువారం జిల్లా మైనింగ్ విజిలెన్స్ ఏడి బాలాజీ నాయక్ తన సిబ్బందితో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఓ ప్రభుత్వ ఉద్యోగిగా విధులు నిర్వహిస్తూ తెల్ల రాయి స్టాక్ పాయింట్ అనుమతులు పొందిన శ్రీ పెనుసిల లక్ష్మీ నరసింహ స్వామి మినరల్స్ యజమాని వై సుబరత్నమ్మ కు సంబంధించి 1200 టన్నుల తెల్లరాయి నిల్వ ఉంచిన స్టాక్ పాయింట్ ను పరిశీలించడం జరిగింది. ఎండిఎల్ అనుమతి పొందిన పత్రాలతో రికార్డులను పరిశీలించి జిల్లా అధికారులకు నివేదిక ఇస్తామని తెలియజేశారు.

బెటర్మెంట్ పరీక్షా ఫలితాల్లో వశిష్ట విద్యార్థుల ప్రభంజనం

ప్రజాశక్తి-కావలి

. ఇటీవల ప్రకటించిన ఇంటర్ బెటర్మెంట్ పరీక్షా ఫలితాలలో కావలి వశిష్ట జూనియర్ కళాశాల విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించి ప్రభంజనం సృష్టించారు. జూనియర్ ఇంటర్ ఎం.పి.సి.లో వి. శ్రీపూజిత 467/470మార్కులు తెచ్చుకుని స్టేట్ ఫస్ట్ ర్యాంక్ సాధించింది. ఎం.చందు ప్రియ, కే.లక్ష్మీ హరితలు 466/470 మార్కులతో స్టేట్ సెకండ్ ర్యాంకులు, సాధించారు. 465/470 మార్కులతో స్టేట్ థర్డ్ ర్యాంకులను ఎన్.వి. సంజన, వి.వి. సాయి హనీసి, బి.హన్సిక, పి.సౌజన్యలు సాధించారు. మరో 12 మంది విద్యార్థులు 460కి పైగా మార్కులు సాధించారు.ఈ సందర్భంగా వశిష్ట జూనియర్ కళాశాల డైరెక్టర్ కోట సురేంద్ర రెడ్డి, ప్రిన్సిపల్ మహమ్మద్ అల్తాఫ్, సిబ్బంది వారిని ఘనంగా అభినందించారు. కళాశాల డైరెక్టర్ కోట సురేంద్రారెడ్డి మాట్లాడుతూ, తమ కళాశాల స్థాపించిన మొదటి సంవత్సరం నుంచి కావలి పట్టణంలో సంచలనాలు సృష్టించిందన్నారు. క్రమం తప్పకుండా వరుసగా మూడు సంవత్సరాలు హ్యాట్రిక్ విజయాలను సాధించిందని హర్షం వ్యక్తం చేశారు.

ఇసుక డంపింగ్ యార్డ్ పరిశీలన

ప్రజాశక్తి-మర్రిపాడు

మండల కేంద్రానికి సమీపంలోని ఇసుక డంపింగ్ యార్డ్‌ను జిల్లా విజిలెన్స్ ఏడి గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా మండల ఇన్‌ఛార్జి తహశీల్దారు మాట్లాడుతూ ఇటీవల ఇసుక డంపింగ్ యార్డ్ నుండి ఇసుక అక్రమంగా రవాణా జరుపుతున్న వాహనాలను స్టేషన్‌కు తరలించి సీజ్ చేశామన్నారు. గత నెల 21వ తేదీన జిల్లా విజిలెన్స్ అధికారులు డంపింగ్ యార్డ్‌ను తనిఖీ చేసి 1,75,425 క్యూబిక్ ఇసుక డంపింగ్ ఉన్నట్టు మైనింగ్ ఏడి బాలాజీ నాయక్ తెలిపారు. జూన్ 6నుండి 27వరకు అదే క్యూబిక్ ఇసుక ఉందని తెలిపారు.ఆయన వెంట మండల ఆర్ఐ సురేంద్ర, వీఆర్వో వెంకటేష్‌లు ఉన్నారు.

నిత్యావసరాలు అందజేత

ప్రజాశక్తి-కావలి.

కావలి పట్టణం తుపాన్ నగర్లో పక్షవాతం కారణంగా మంచానికే పరిమితమైన షేక్ బాదుల్లాకి కావలి పట్టణం కాలేరు గుంట నివాసులు రమ, ఆమె భర్త యువరాజ్ జన్మదినం సందర్భంగా గురువారం సంయుక్త సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర ఆధ్వ ర్యంలో నిత్యావసర వస్తువులు, 25కేజీల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర, హ్యాపీ సేవా సంస్థ అధ్యక్షుడు సయ్యద్ ఘనీ బాషా, యువరాజ్, రమ అన్నలు శివక్రిష్ణ,సాంబయ్యలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర మాట్లాడారు.

శ్రీచైతన్య విద్యార్థిని ప్రతిభ

ప్రజాశక్తి-కావలి.

బుధవారం విడుదల చేసిన జూనియర్ ఇంటర్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్ష ఫలితాల్లో కావలి శ్రీచైతన్య జూనియర్ కళాశాల జూనియర్ బైపిసి విద్యార్థిని పి.కృష్ణ సౌజన్య 434/440మార్కులతో టౌన్ ఫస్ట్ సాధించింది. అందులో భాగంగా కళాశాలలో అభినంద సభలో కళాశాల డైరెక్టర్ ఎస్.వెంకయ్య, పివిఎస్. ప్రసాద్, ప్రిన్సిపల్ టి.వి.లుకోధర్, అధ్యాపక, అధ్యాపేకతర సిబ్బంది పాల్గొన్నారు.

రామలింగేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు

ప్రజాశక్తి-విడవలూరు

శ్రీ కామాక్షి సమేత రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు గురువారం ధ్వజారోహణ కార్యక్రమానికి భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ ప్రధాన అర్చకులు శ్రీకాంత్ శర్మ రామలింగేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు స్వామివారు శేష వాహనము పై దర్శనమిచ్చారు. ఆలయ కార్య నిర్వాహణ అధికారి గుమ్మి నేని రామకష్ణ భక్తులకు ఎటువంటి అసౌకర్యాలకు కలగకుండా అన్ని ఏర్పాట్లను పర్యవేక్షించారు. కార్యక్ర మంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



ఆస్ట్రేలియా హై కమిషనర్ ఫిలిప్ గ్రీన్‌ను కలిసిన ఎంపి వేమిరెడ్డి

ప్రజాశక్తి-నెల్లూరు

నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఆస్ట్రేలియా హై కమిషనర్ ఫిలిప్ గ్రీన్ ను మర్యాదపూర్వకంగా కలిశారు.గురువారం సాయంత్రం పలువురు లోక్ సభ ఎంపిలతో ఢిల్లీలోని ఆస్ట్రేలియన్ హై కమిషనర్ ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం జరిగింది.ఈ సమావేశానికి హాజరైన వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఆస్ట్రేలియా హై కమిషనర్ ఫిలిప్ గ్రీన్ కు పుష్పగుచ్ఛం అందించి సత్కరించారు.అనంతరం ఆయనతో విపిఆర్ భేటీ అయి పలు అంశాలపై చర్చించారు.

చట్టాలపై అవగాహన

ప్రజాశక్తి-ఇందుకూరుపేట:స్థానిక ఐసిడిఎస్ కార్యాలయంలో ఇందుకూరుపేట ప్రాజెక్టు పరిధిలోని అంగన్‌వాడీలకు మిషన్ వాత్సల్య వన్డే డిస్ట్రిక్ లెవెల్ ట్రైనింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఐసిడి ఎస్ పీడీ హేనసుజన విచ్చేశారు.ఈ సందర్భంగా బాల్యవివాహాలు, ఫోక్సో చట్టం, పిసిపి ఎన్‌డిటి యాక్ట్‌చట్టాల అవగాహన గురించి అంగన్ వాడీ టీచర్లకు అవగాహన కల్పించా రు.కార్యక్రమంలో ఐసిపిఎస్ డిసిపిఒ సురేష్, ఎసిడిపిఒ రాజ్య లక్ష్మి, సూపర్‌వైజర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

సిఐటియు రాష్ట్ర కౌన్సిల్ సమావేశాలను జయప్రదం చేయండి

ప్రజాశక్తి-ఇందుకూరుపేట:ఆగస్టు 5,6 తేదీలలో సిఐటియు రాష్ట్ర కౌన్సిల్ సమావేశాలను జయప్రదం చేయాలని అంగన్‌వాడీ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు సుజాతమ్మ, సిఐటియు మండల అధ్యక్షులు చాన్ బాషాలు కోరారు. గురువారం ఇందుకూరుపేట సిపిఎం కార్యాలయంలో సిఐటియు కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా యూనియన్ అంగన్వాడీ అధ్యక్షురాలు సుజాతమ్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్నం స్టీల్ ప్లాంట్‌ను ప్రయివేటు వ్యక్తులకు అప్పజెప్పాలనే కేంద్ర ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా గత నాలుగు సంవత్సరాల నుంచి సిఐటియు పోరాడుతుందన్నారు. మున్సిపల్ కార్యకర్తలు, అంగన్వాడీ కార్యకర్తలు, సమగ్రశిక్ష అభియాన్ కార్మికులు సమ్మె పోరాటాలు సిఐటియు ముందుండి నడిపించి విజయాలను అందించిందని తెలిపారు. సమావేశంలో సిపిఎం మండల కార్యదర్శి మైపాటి కోటేశ్వరరావు, మనోహర్ తతరులు పాల్గొన్నారు.

హామీలు అమలు చేయాలి

ప్రజాశక్తి-అనంతసాగరం:మండల కేంద్రంలోని ఐసిడిఎస్ ప్రాజెక్ట్ వద్ద జరిగిన మర్రిపాడు, డీసీ పల్లి సెక్టార్ ల సమావేశం జరిగింది.ఈ సమావేశం లో రెండు సెక్టర్లకు సంబంధించిన అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు నాయకులను ఎన్నుకున్నారు. 42రోజుల సమ్మె లో సాధించుకున్న జిఒలను అమలు కోసం పోరాడాలని, పోరాడితేనే సమస్యలు పరిష్కారం అవుతాయని అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యునియన్ జిల్లా కార్యదర్శి రెహానా బేగం అన్నారు. అనంతరం డీసీ పల్లి సెక్టార్ నాయకులుగా అరుణా, పర్వీన్, మర్రిపాడు సెక్టార్ నాయకులుగా లక్ష్మి, ఆదిలక్ష్మి, పద్మలను ఎన్నుకున్నారు..కార్యక్రమంలో సిఐటియు అనంతసాగరం మండల కార్యదర్శి అన్వర్ బాషా, అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు నాయకులు సునీత, డీసీ పల్లి, మర్రిపాడు సెక్టార్‌ల అంగన్‌వాడీలు పాల్గొన్నారు.

విద్యార్థులకు విద్యా సామగ్రి పంపిణీ

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ (చేజర్ల):మండల కేంద్రమైన చేజర్ల గ్రామ పంచాయతీ అరుంధతీయ వాడలోని ప్రాథమిక పాఠశాలలో విద్యార్థినీ విద్యార్థులకు చేజర్ల గ్రామ పంచాయతీ 9.వార్డు సభ్యురాలు సోమవరపు సంగీత 4 సంవత్సరాల నుంచి విద్యార్థులకు అవసరమైన విద్యా సామగ్రి పలక, నోట్ బుక్స్, పెన్సిల్స్, జామెంట్రీ బాక్స్ వారికి అవసరమైన టువంటి విద్యాసామగ్రిని అందిస్తున్నారు. గురువారం ప్రాథమిక పాఠశాలలో విద్యాసామగ్రి అందిం చడం జరిగింది.కార్యక్రమంలో ఉపాధ్యా యుడు రమణారెడ్డి, టిడిపి దళిత నాయకుడు సోమవరపు హజరత్, స్కూల్ వైస్ ప్రెసిడెంట్ ఆత్మకూరు భాగ్యమ్మ, కాలనీవాసులు కాకుమూరి జయరామయ్య, ఆంజనేయులు, ఆత్మకూరు రవికుమార్, సుబ్బరాయుడు, వెంకట కృష్ణయ్య, అర్జున్ కుమార్, పిల్లలు పాల్గొన్నారు.